వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 22 డిసెంబర్ 2022

ఓటుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

తహశీల్దార్ సత్యానందం,

రామాపురం.డిసెంబర్ 21 ప్రభాతవార్త

ప్రతి ఒక్క ఓటరు ఓటుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరిగా చేసుకోవాలని తహశీల్దార్ సత్యానందం, ఎంపిడివో హైదర్‌వలిలు సూచించారు. ఎంపిడివో కార్యా లయంలో బిఎల్‌వోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటరు ఓటుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరిగా చేసుకోవాలని లేని పక్షంలో ఓటు హక్కు ను కోల్పోతాడని తెలిపారు. బిఎల్‌వోలు తప్పనిసరిగా ప్రతి ఓటుకు ఆదార్‌ను అనుసంధానం చేయాలని సూచిం చారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు నమోదు చేసుకోవచ్చని వారికి తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటి తహశీల్దార్ అరవింద్ కిషోర్, ఆర్ఐ రవికుమార్, బిఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారంలో వైసీపీ ప్రభుత్వం విఫలం

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 21, ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారం వైసీపీ ప్రభుత్వం విఫల మైందని మాజీ ఎమ్మెల్యే టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ర మేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఇదేం కర్మ కార్యక్ర మంలో భాగంగా రెడ్డివారిపల్లె, నందివాండ్లపల్లె గ్రామాల్లో ఆయన పర్యటించారు. వైసీపీ మూడున్నర సంవత్స ర కాలంలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందని అన్ని సమస్యలు ఉన్నాయన్నారు. మారుమూల ప్రాంతాలకు రోడ్లు సరిగా లేవని ప్రజ లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తొందరలో మంచి పరిపాలన వస్తుంద ని ప్రజలు ధైర్యంగా ఉండాలని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కాలాడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాసులు, చెంద్రాయుడు, టీడీపీ కార్యకర్తలు వీర నాగిరెడ్డి, చిన్న పీరయ్య, రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీలర్ల వద్ద టన్నుల కొద్దీ రేషన్ బియ్యం నిల్వ!

సంబంధిత అధికారికి తెలిసినా చూసీ చూడనట్లు - ఏ డీలర్ దగ్గర తనిఖీ చేసినా 4 టన్నులు బియ్యం
విజిలెన్స్ తనిఖీలు చేస్తేనే బియ్యం పట్టివేతా? - స్థానిక అధికారులు ఎందుకు పట్టుకోరు?
ముడుపులు తీసుకొని చూసీ చూడనట్లు?

బద్వేలు, డిసెంబరు 21 ప్రభాతవార్త :

రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయని విజిలెన్స్ అధికా రులు ఏదో ఒక సమయంలో దాడులు చేసి బద్వేలులో కేసులు నమోదు చేస్తున్నారు. స్థానిక అధికారులు దాడులు చేసి రేషన్ బి య్యం పట్టుకునే అవకాశాలు ఉన్నప్పటికీ ముడుపులు తీసుకొని వది లేయడంతో విజిలెన్స్ అధికారులు వచ్చినపుడు మాత్రమే బియ్యం పట్టుకుంటున్నారు. అంటే సంబంధిత ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటి నిర్ల క్ష్యంగా ఉండడమేగాక డీలర్లకు, డీటికి మధ్య సత్సంబంధాల వల్ల రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నా చూసీ చూడనట్లు వ్యవహరిస్తు న్నారనే ఆరోపణలున్నాయి. గత కొద్ది రోజులుగా బద్వేలులో రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు సరఫరా చేసే ప్రముఖ వ్యక్తి రేషన్ బియ్యం కొనుగోలు చేయడం పూర్తిగా మానేయడంతో డీలర్ల వద్ద టన్నుల కొద్దీ రేషన్ బియ్యం నిల్వ ఉన్నాయి. ఖచ్చి తంగా అధికారులు రేషన్ కార్డుల ప్రకారం బియ్యం ఇస్తున్నపుడు టన్నుల కొద్దీ డీలర్ల వద్ద బియ్యం ఎలా వస్తాయని అనుకోవచ్చు. కానీ పొరపాటు, దాదాపు లబ్ధిదారులు డీలర్లకే బియ్యాన్ని ఇచ్చి డబ్బులు తీసుకొని వెళుతున్నారు. కొంత మంది మాత్రమే రేషన్ బియ్యాన్ని ఇంటికి తీసుకువెళుతున్నారు. అయితే నిల్వ ఉంచిన బియ్యం గత 4 నెలలుగా పేరుకుపోవడంతో ప్రతి రేషన్ డీలరు వద్ద టన్నుల కొద్దీ బియ్యం పక్కదారి పట్టేందుకు సిద్ధంగా ఉన్నా యి. గతంలో రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసే ఒక వ్యాపారి జోరు గా వ్యాపారం సాగించిన నేపథ్యంలో కేజి డీలర్ల వద్ద రూ.10 నుండి 12 రూపాయల వరకు అమ్మేవారు. అంతే కాకుండా బయటి వ్యక్తు లు కూడా వీధులలోకి వచ్చి కేజీ 12 రూపాయలు వంతున కొనుగోలు చేసి ఆ వ్యాపారికి ఇచ్చేవారు. ఈ మధ్య ఆ వ్యక్తి వ్యాపారం తగ్గించుకున్నాడో? లేకుంటే అధికారుల ఒత్తిళ్ళ వల్ల మానేశాడో తెలియదు కానీ బియ్యం కొనుగోలు చేయకపోవ డంతో టన్నుల కొద్దీ రేషన్ బి య్యం నిల్వ ఉంచారు. దీనికి తోడు కొంత మంది డీలర్ల మరి కొంత మంది వద్ద నుండి కొనుగోలు చేసిన బియ్యాన్ని కూడా నిల్వ ఉంచినట్లు తెలుస్తుంది. బద్వేలు, గోపవరం మండలాల్లో టన్నుల కొద్దీ రేషన్ బియ్యం డీలర్ల వద్ద నిల్వ ఉంచినట్లు పక్కా సమాచారం. చుట్టుప్రక్కల ఇళ్లల్లోనో, బంధువుల ఇళ్లల్లోనో రేషన్ బియ్యం నిల్వ ఉంచారు. ఈ మధ్య కాలంలో విజిలెన్స్ అధికారులు దాడులు చేయడం వలన నెల్లూరు రోడ్‌లోని డాబా వద్ద భారీగా రేషన్ బి య్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్థానిక అధికారులకు తెలిసి కూడా చూసీ చూడనట్లు వ్యవహరించారే తప్ప ఒక్కరు కూడా దాడి చేసిన సంఘటనలు లేవు. ఎన్‌ఫోర్స్‌మెంట్ తహసీల్దారు కేవలం రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు నియమించిన అధికారి అయినప్పటికీ ఆ వ్యక్తి డీలర్లతో కుమ్మక్కై రేషన్ మాఫియా వ్యక్తులతో చేతులు కలిపి రేషన్ బియ్యాన్ని పక్క ప్రాంతాలకు తరలి స్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ఈ మధ్య కాలంలోనే నెల్లూరు రోడ్‌లోని కృష్ణా కాంప్లెక్స్ సందులో బద్వేలు ఎస్ఐ రమణ ఒక ఇంటిలో దాచి ఉంచిన రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం (ఫైల్ ఫోటో), ఆటోలో రేషన్ బియ్యం తరలింపు (ఫైల్ ఫోటో).

విజిలెన్స్ అధికారులకు, పోలీసులకు దొరుకుతున్న రేషన్ బియ్యం ఆ శాఖలో పనిచేసే అధికారులకు దొరక్కపోవడం ఏమిటి. అంటే దీనిని బట్టి చూస్తే రేషన్ బియ్యాన్ని గోడౌన్ నుండి బయటికి వచ్చాక డీలర్ల వద్ద నుండి పక్కదారి పట్టే మార్గానికి అధికారులే దారి చూపినట్లు కనపడుతుంది. ప్రతి డీలరు వద్ద టన్నుల కొద్దీ రేషన్ బియ్యం ఉన్నపుడు ఒక్కరిపైన కూడా ఎందుకు కేసులు నమోదు చేయలేక పోతున్నారు. ఆ బియ్యాన్ని ఎందుకు స్వాధీనం చేసుకోలేద నే విమర్శలున్నాయి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ప్రతి పేదవాడికి రేషన్ బియ్యం అందించి వారి కడుపు నింపాలని చూస్తుంటే ఇలా బియ్యం పక్కదారి పట్టడం చూస్తుంటే ప్రభుత్వ పథకాలు నీరు కారేందుకు అధికారులు దోహదపడుతున్నట్లు కనపడుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రేషన్ బియ్యం సక్రమంగా పేద ప్రజలకు అందేలా చూడాలి తప్ప, ఆ బియ్యం పక్కదారి పట్టకుండా డీలర్ల వద్ద ఉన్న టన్నుల కొద్దీ బియ్యాన్ని స్వాధీనం చేసుకోవాలని పలువురు కోరుతున్నారు.

మనిషి తలరాత మారాలంటే చదువుతోనే సాధ్యం

-పేద విద్యార్థులు చదువుకు మంచి అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం
-ప్రతి విద్యార్తి బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి
-విద్యార్థులుకు ట్యాబులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి.డిసెంబర్ 21 ప్రభాతవార్త

మనిషి తలరాత మారాలంటే చదు వుతోనే సాధ్యమని ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ పేర్కొన్నారు. బుధ వారం రాయచోటి పట్టణంలోని జిల్లా పరి షత్ బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు కలెక్టర్ గిరీషా పిఎస్ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధికా నిధులు ఖర్చు చేస్తూ పేద విద్యార్థుల చదువుకు మంచి అవకాశాలు కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం అందించే ఈ అవకాశాలను విద్యార్తులు సద్వినియోగం చేసు కొని బాగా చదివి తల్లిదండ్రులకు మీ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. పేద విద్యార్థులు సైతం డిజిటల్ విధానంలో విద్యను అందుబాటులోకి తెస్తూ తరగతి గదు లలో చెప్పే పాఠాలను ఇంటికి వెళ్లిన తర్వాత మరింత సుల భంగా నేర్చుకునేందుకు వీలుగా బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లు విద్యార్థులకు ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి ట్యాబ్‌ను చక్కగా సద్వినియోగం చేసుకుని సాంకేతిక సహాయంతో మరింత ముందుకు వెళ్లాలన్నారు. ట్యాబ్ నందు అవాంఛనీయ సైట్ల యాప్స్‌ను నిరోదించే ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అమర్చడం జరిగిందని ఏదైనా సమస్య తలెత్తితే సమీపంలోని సచివాలయాల్లో ఇచ్చి వారం రోజుల లోపల రిపేరు చేయించుకోవచ్చన్నారు. ప్రతి విద్యార్థి ఇప్పటి నుంచే లక్ష్యాన్ని ఎంచుకుని ఆ లక్ష సాధన దిశగా ముందుకు వెళ్లి ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. జిల్ల పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కె.రామాపురం విద్యార్థులుకు 33 ట్యాబ్‌లు కలెక్టర్ చేతులు మీదుగా అందజేయడం జరిగింది. మిగిలిన అన్ని పాఠశాలలో ఈ నెల 29వ తేదీ లోపల విద్యార్థులకు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాఘవరెడ్డి, ఎంఈవో రమాదేవి, ప్రదానోపాధ్యాయులు సైరాబాను, శ్రీనివాసరాజు, సిఎంఓ కరుణాకర్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టరు

పులివెందుల, డిసెంబరు 21, ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 24, 25 తేదీల్లో పులివెందులలో నిర్వహించే పర్యటనను ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలని కలెక్టరు విజయ్‌రామరాజు ఆదేశించారు. బుధవారం పులివెం దులలో ఎస్పీ అన్బురాజన్, జేసీ సాయికాంత్‌వర్మ, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, తదితరులతో కలిసి ఆయన పర్య టించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఈనెల 23న కమ లాపురం, ఇడుపులపాయ, 24, 25 రెండు రోజులు పులి వెందులలో వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించారు. ప్రణాళికాబద్ధంగా ప్రతి ఒక్కరు పనిచేసి ఎలాంటి లోటు పాట్లు లేకుండా సీఎం పర్యటన విజయవంతం చేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రారంభించనున్న బస్టాండు ప్రాం తంలో ప్రజలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, ఎటు నుండి రావాలి, ఎటు నుండి వెళ్లాలి, బందోబస్తు ఏర్పాట్లు గురించి పరిశీలించారు. అలాగే సీఎస్ఐ చర్చిలో సీఎం ప్రార్థ నలు నిర్వహించే ప్రదేశంలో భద్రతా చర్యలు, ప్రార్థనలకు ఎంతమందిని అనుమతిస్తున్నారు, తదితర వివరాలను కలె క్టరు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ట్రైనీ కలెక్టరు రాహుల్‌మీనా, ఇంటెలిజెన్స్ డీఎస్పీ రాజారెడ్డి, మ్మలమడుగు ఆర్డీవో వెంకటేశ్వర్లు, ద్వామా పీడీ యదుభూషణ్‌రెడ్డి, సాంఘిక సంక్షేమశాఖ జేడీ జయప్రకాశ్, ఐసీడీఎస్ పీడీ రాణి, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సభకు ముమ్మర ఏర్పాట్లు

- సభాసమయం మధ్యాహ్నం 1కి మార్పు
- ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం, డిసెంబరు 21, ప్రభాతవార్త:

కమలాపురం బహిరంగ సభకు 23వ తేదీన ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంగా సీఎస్ఐ చర్చీ ప్రాంగణంలో బహిరంగ సభ ఏర్పాట్లను మరో సారి ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డిలు సభా ప్రంగణం, హెలీప్యాడ్, పార్కింగ్ తదితర పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. దాదాపు రూ.902 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి 23న వస్తున్న సీఎం ఉదయం 10 గంటలకు జరగాల్సిన సభను మధ్యాహ్నం 1 గంటకు మార్చడం జరిగిందని వారు తెలిపారు. సీఎం బహిరంగ సభకు ప్రజలు భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పార్టీశ్రేణులకు సూచించారు. సభకు వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు.

సుభిక్ష పాలన జగనన్నకే సాధ్యం

ఎమ్మెల్యే కొరముట్ల, కొండూరు అజయ్‌రెడ్డిలు
వైభవంగా ముఖ్యమంత్రి జన్మదినోత్సవం

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 22 ప్రభాతవార్త

రాష్ట్రంలోని ఎస్టి, బిసి, మైనార్టీల సంక్షేమమే జగనన్న సుభిక్ష పాలన అని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, రాష్ట్ర స్కిల్‌డెవలప్‌మెంట్ ఛైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డిలు అన్నారు. బుధవారం రైల్వేకోడూరు పట్టణంలోని టోల్‌గేటు వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 50వ జన్మదినోత్స వ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తూ ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదిస్తూ ఆంధ్ర ప్రజల అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ నిత్యం ప్రజాసేవకే కట్టుబడి పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ముఖ్యంగా రైల్వేకోడూరు పట్టణంలో వేంకటేశ్వరస్వామి దేవాలయంలో జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కొరకు ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి రైల్వేకోడూరు ప్రజల సమస్యల దృష్టిలో ఉంచుకొని అందరికి అందుబాటులో ఉండేవిధంగా లక్షలాది రూపాయలు వెచ్చించి అద్భుతంగా నిర్మించిన బస్‌షెల్టర్, మరుగుదొడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల, కొండూరు అజయ్‌రెడ్డిలు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి చేసిన సంఘ సేవా కార క్రమాన్ని వారు ఘనంగా అభినందించారు. సమాజంలోని ప్రతిఒక్కరి వద్ద డబ్బులు ఉన్నా సంఘ సేవా కార్యక్రమానికి ముందుకు అందరూ రాలేరని అది ఒక ధ్వజారెడ్డికే దక్కిందన్నారు. అనంతరం ఎపిఎండిసి సంస్థ ఏర్పాటు చేసిన పట్టణ అభివృద్ధి కార్యక్రమానికి వారు లాంచనంగా ప్రారంభించారు. పట్టణంలోని డివైడర్స్ మధ్య ఉన్న మొక్కల పెంపకం అభివృద్ధి కార్యక్రమాన్ని వారు లాంచనంగా ప్రారంభించారు. అదేవిధంగా స్థానిక ప్రభుత్వాసుపత్రి నందు రోగులకు బ్రెడ్‌లు, పండ్లు పంపిణీ చేశారు. రక్తదాన శిబిరానికి వెళ్లి రక్తదాతలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, ఉమ్మడి జిల్లాల ఎపిటి జాయింట్ వెంచర్‌ఆఫ్ టిసిఎస్ డాక్టర్ యనమల భాస్కర్, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, రైల్వేకోడూరు ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ, మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, విపిఆర్‌కండ్రిక సొసైటి ప్రెసిడెంట్ సుదర్శన్‌రాజు, సుధాకర్‌రాజు, సర్పంచ్‌లు హరిక్రిష్ణారెడ్డి, గోపి, దార్ల చంద్రశేఖర్, అన్వర్‌బాషా, కరిముల్లా, కొప్పల శంకరయ్య, రమేష్, నాగేంద్ర, రాజాతో పాటు పలువురు వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

ఇళ్లనిర్మాణాలను వేగవంతం చేయండి

వార్త IV వ పేజీలో

రాయచోటి జిల్లా కేంద్రం అయినప్పటికి అభివృద్ధి శూన్యం

-అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కల్లిబొల్లిమాటలతో కాలయాపన చేస్తున్న మున్సిపల్ అధికారులు
-పట్టణంలోని రోడ్లు అన్ని గుంతలమయం -మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి.డిసెంబర్ 21 ప్రభాతవార్త

స్థానిక ప్రజలు కోరికమేరకు సుద్దలవాండ్లపల్లి రోడ్డు మార్గంలో గుంతలతో దెబ్బతిన్న రోడ్డును సొంత నిధులతో మరమ్మత్తులు చేయిస్తానని రాయచోటి నియోజకవర్గం తెలు గుదేశం పార్టీ యువ నాయకులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హామి ఇచ్చారు. నేటి నుంచే పనులు ప్రారంభిస్తానని ప్రజ లకు తెలియజేశారు. సొంతనిధులతో రోడ్డు పని చేయిస్తానని చెప్పటడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం నిధులతో పనులు చేసిన అందులో కొంత వాటా మిగిల్చుకోవడం నాయకులు కాంట్రాక్టర్లు లక్షణం అయితే రాంప్రసాద్‌రెడ్డి అధికార పార్టి నుంచి ప్రతిపక్ష పార్టీలో చేరి తన సొంత నిధులతో ప్రజల కోసం రోడ్డు మరమ్మత్తులు చేయిస్తానని చెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాయ చోటి పట్టణం మదనపల్లి రోడ్డు ఆర్చి నుంచి సుద్దల వాండ్లపల్లికు పోయే గుంతలమయం అయిన రోడ్డును స్థాని కులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ ప్రాంతంలో నివా సాలు పెరిగిపోతున్నప్పటికి మౌళిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయిందని స్తానికులు వారి దృష్టికి తీసు కువచ్చారు. తమ సమస్యలను విన్న వెంటనే స్పందించి రో డ్డు మరమ్మత్తులు చేయిస్తానని హామి ఇచ్చిన మండిపల్లి రా ం ప్రసాద్‌రెడ్డికి స్తానికులు కృతజ్ఞతలు తెలియజేశారు. వారి వెంట రఘురామరాజు, సికె రాజు, నాగరాజు, జయరామ రాజు, నాగార్జున, వేణుగోపాల్‌రెడ్డి, సుధాకర్, రవి, శివా రెడ్డి, రాజు, ఆంజనేయులు నాయుడు

దివ్యాంగులకు ప్రభుత్వం చేయూత

విభిన్న ప్రతిభావంతుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి
350 మంది దివ్యాంగులకు ఉచితంగా రూ.1.63 కోట్ల విలువైన పరికరాలు అందజేత
ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ రెడ్డి

కడప, డిసెంబర్ 21 ప్రభాతవార్త

దివ్యాంగులమని నిరుత్సాహ పడ కుండా... ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేయుత నిచ్చి, దివ్యాంగులకు ప్రత్యేక గుర్తింపును అందిస్తోందని ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా,కడప ఎంపీ అవినాష్ రెడ్డి సంయు క్తంగా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్క రించుకుని విభిన్న ప్రతిభావంతులవయో వృద్ధుల సహాయ సంక్షేమ శాఖ, సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో 350 మందికి విభిన్న ప్రతిభావంతులకు రూ1.63 కోట్లతో పలు రకాల పరికరాలు అందించే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా,కడప ఎంపీ అవినాష్ రెడ్డి, కమ లాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డిలు హాజరయ్యారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం అంజాద్ బాషా మాట్లాడుతూ మనసున్న ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న విభిన్న ప్రతిభావంతులకు రూ.1.63 కోట్ల రు విలువగల మూడు చక్రాల స్కూటర్, వినికిడి యంత్రాలు, ట్రైసైకిళ్లు, వీల్‌చైర్స్, రోలెటర్స్, సీ.పీ చైర్స్, తదితర పరికరాలను పండుగ వాతావరణం లో పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. జిల్లాలో దివ్యాంగు లకు ఉచితంగా వినికిడి యంత్రాలు, ట్రైసైకిళ్లు, వీల్ చైర్లు అందిం చడంతో పాటు ఈ సారి ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి 73 మందికి మోటోరైజడ్ స్కూటర్లను అందించడం హర్షించదగ్గ అంశం అన్నారు.కుల, మత, వర్గ రాజకీయ భేదాలు చూడకుండా అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అందించాలని ద్యే యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పని చేస్తున్నారన్నారు. కమ లాపురం ఎమ్మెల్యే రవీంద్రా రెడ్డి మాట్లాడుతూ నడవలేనివారిని,అంధులకు వినికిడి లోపం ఉన్న అర్హులైన దివ్యాంగులందరికీ రాష్ట్ర ప్రభుత్వం చేయుతనిస్తూ త్రిచక్ర మోటార్ బైక్‌లు, వినికిడి యంత్రాలు, ట్రైసైకిళ్లు, వీల్ చైర్లు అందజేయడం నిజంగా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో నగర మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటి మేయర్ నిత్యానంద రెడ్డి,డిఆర్వో గంగాధర్ గౌడ్,విభిన్న ప్రతిభావంతులు,వయోవృద్ధుల సహాయ సంస్థ చైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్,ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రా రెడ్డి సర్వశిక్ష అభియాన్ ఏపిసి ప్రభాకర్ రెడ్డి,కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ కమిషన్ పేరు చెప్పి అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మెన్ చిత్తా విజయప్రతాప్ రెడ్డి

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 21ప్రభాతవార్త:

ఫుడ్ కమిషన్ పేరుతో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆంధ్రప్రదేశ్ ఆహార కమిషనర్ ఛైర్మెన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం పోరుమామిళ్ళ పట్టణంలోని పోలీసుస్టేషన్ ఆవరణంలో విలేకరులతో మాట్లాడుతూ సంద్యాల జిల్లాలో ఒక గుర్తు తెలియని వ్యకి ్ హోటల్ యజమాన్యాలను ఫ/డ్ కమిషన్ పేరు చెప్పుకొని డబ్బులు వసూలు చేస్తున్నారని తమ దృష్టికి రాగా వారి వివరాలు సేకరించి జిల్లా ఎస్పీకి సమాచారం ఇచ్చి, పోరుమామిళ్ళ పోలీసుస్టేషన్ ఫిర్యాదు చేశామన్నారు. పోలీసులు వెంటనే స్పందించి అతివేగంగా పుడ్ కమిషన్ పేరుతో అక్రమ వసూలు చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేఇస కోర్టుకు హాజరు పరుస్తునా ్నరన్నారు. అవినీతికి ప్రోత్సహించే దుశ్చర్య కార్యక్రమాలను చేపట్టే వారిని ఉపేక్షించేది లేదని, ఇలాంటి సంఘటనలు ప్రజలు దృష్టికి వస్తే తమకు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

పీలేరు, డిసెంబరు 21 ప్రభాతవార్త

నేటి సమాజంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదామని పీలేరు మాజీ ఎమ్మెల్యే జీవి. శ్రీనాథరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కోటపల్లె బాలుర హైస్కూల్ ప్రాంగణంలో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాదరెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పాఠశాలల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఆధారపడి ఉందన్నారు. వైసీపీ నాయకులు చలపతి, నరసింహారెడ్డి, నరేష్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, చంద్రారెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కళాకారులకు అన్నదానం

పీలేరు, డిసెంబరు 21 ప్రభాతవార్త

మండలంలోని గర్నిమిట్ట యల్లమ్మ తల్లి ఆలయం వద్ద బుధవారం రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మండల వైకాపా యువజన కన్వీనర్ గజ్జల శీనురెడ్డి జానపద కళా కారులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అంద జేశా రన్నారు. జానపద కళాకారులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

సంక్షేమ పథకాల ప్రధాత సీఎం జగన్

పీలేరు, డిసెంబరు 21 ప్రభాతవార్తః

రాష్ట్రంలో సంక్షేమ పథకాల ప్రధాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సీఎం జన్మదినాన్ని పురస్క రించుకుని స్థానిక మార్కెట్ యార్డులో భారీ కేకును చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం మార్కెట్‌యార్డులో రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 60 మంది వైసీపీ నాయ కులు రక్తదానం చేశారు. అనంతరం స్థానిక ఎంఎం ఫంక్షన్ హాల్‌లో పీలేరు, కేవిపల్లె మండలాల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి, రాష్ట్ర మైనారిటీ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్‌అహ్మద్, ఏపీఎండీసీ ఛైర్మన్ హరీష్‌రెడ్డి, జడ్పీటీసీ ఏటీ రత్నశేఖర్‌రెడ్డి, సర్పంచిలు డాక్టర్ హబీబ్‌బాషా, దండు జగన్ మోహన్‌రెడ్డి, చంద్రారెడ్డి, మార్కెట్‌కమిటీ ఛైర్మన్ కడప గిరిధర్‌రెడ్డి, జడ్పీ కోఆప్షన్ షఫీ, డైరెక్టర్లు భాస్కర్‌నాయుడు, నాగరాజమ్మ, నాయకులు హుమయూన్, జయరామచంద్రయ్య, ఉదయ్, ఆనంద్, చైతన్యరెడ్డి పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

పీలేరు, డిసెంబరు 21ప్రభాతవార్తః

స్కానింగ్ సెంటర్‌లో లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం అని జిల్లా అడిషినల్ డీఎంహెచ్ఓ డాక్టర్ శైలజ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్‌కేఆర్, మాధవి నర్సింగ్‌హోమ్, మౌర్య, స్టార్‌లైట్, ప్రభుత్వా సుపత్రిలో స్కానింగ్ సెంటర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 108 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని అందులో మదనపల్లెలో 50, పీలేరులో 16 ఉన్నాయని ప్రతి స్కానింగ్ సెంటర్‌లోను రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని, స్కానింగ్ సెంటర్‌లో స్కానింగ్‌చేసిన ఫారం ఎఫ్‌ను ఆన్‌లైన్ చేయాలన్నారు. నిబంధనలుకు విరుద్దంగా స్కానింగ్ సెంటర్లు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దేవిడ్ సుకుమార్, జిల్లా డెమోఅధికారి దేవశిరోమణి, డాక్టర్లు మంజుల, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

వాల్మీకిపురం, డిసెంబరు 21 ప్రభాతవార్తః

సంక్షేమ పథకాల ఆధ్యుడు, రథసారథి మన సీఎం జగన్‌మోహన్ రెడ్డి అని రాష్ట్ర కురబ కార్పోరేషన్ డైరెక్టర్ నరసింహులు, సింగిల్ విండో అధ్యక్షులు రామకష్ణారెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలోని చింతపర్తిలో విండో అధ్యక్షులు ఆధ్వర్యంలో కేకు కట్ చేశారు. వాల్మీకిపురం పంచాయతీ కార్యాలయంలో సర్పంచి గంగులమ్మ కేకు కట్ చేశారు. నాయక్‌వీధిలోని మైనారిటీ నాయకులు ఖలీమ్ ఆధ్వర్యంలో ఆన్నదాన కార్యక్రమం నరసింహులు ప్రారంభించి సీఎం జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యులు చింతల శివానందరెడ్డి, చింతల ఆనంద్ రెడ్డి, ఉప సర్పంచి కేశవరెడ్డి, రవి, అనంద్, రాయుడు, సైఫుల్లా, ఇమ్రాన్, సాదిక్, బాబు పాల్గొన్నారు.

పాఠశాల మార్గమధ్యంలో నక్షత్రపు తాబేలు

పీలేరు, డిసెంబరు 21 ప్రభాతవార్తః

తనకు దొరికిన నక్షత్రపు తాబేలును తల్లిదండ్రులకు తెలిపి అటవీశాఖ అధికారులకు అప్పగించిన సంఘటన అన్నమయ్య జిల్లా పీలేరు మండలం జర్నలిస్టు కాలనీలో బుధవారం చోటుచేసు కుంది. వివరాలు జర్నలిస్టు కాలనీలో నివాసం ఉంటున్న దివిటీ వార్తపత్రిక ఎడిటర్ ఎం. ప్రభాకర్‌రెడ్డి కుమారుడు ఎం.గుణాకర్‌రెడ్డి, కుమార్తె మోక్షితరెడ్డి పీలేరు బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. రోజులాగే పాఠశాల నుంచి ఇంటికి చేరు కునే క్రమంలో బుధవారం సాయంత్రం దారి మధ్యలో చెరువు కట్ట వద్ద నక్షత్రపు తాబేలు విద్యార్థుల కంటపడింది. విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపి రోడ్డుపై ప్రమాదకర పరిస్థితిలో ఉన్న నక్షత్రపు తాబేలును జాగ్రత్తగా తీసుకుని అటవీశాఖ అధికారు లకు సమాచారం అందించారు. ఎఫ్‌ఆర్‌ఓ రామ్లానాయక్ వెంటనే తన సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన పీలేరు అటవీశ్ఖ అధికారులు వచ్చి నక్షత్రపు తాబేలును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పరిసర అటవీ ప్రాంతంలో విడిచిపెట్టినట్లు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

కురబలకోట, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణకు మొక్కలను ప్రతి ఒక్కరూ నాటి సంరక్షించాలని గోల్డన్ వ్యాలీ విద్యాసంస్థల అధినేత ఎన్‌వి. రమణా రెడ్డి అన్నారు. బుధవారం సిఎం జన్మదిన వేడుకలను కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పచ్చతోరణ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణంలో మొక్కలను నాటారు. ప్రతిఒక్కరూ బాధ్యతత పచ్చతోరణం కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఫారెస్టు రైంజర్ ఆఫీసర్ మధుసూదన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒకొక్క మొక్కనునాటి సంరక్షించాలని కోరారు. మొక్కలను విరివిగా పంపిణీ చేసేందుకు నర్సరీల్లో ప్రభుత్వం సరఫరా చేస్తొందన్నారు. తెట్టు సర్పంచ్, కురబలకోట సర్పంచ్ నులక మనోహర్‌రెడ్డి, మనోహర్ కళాశాల ఆవరణంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో గోల్డన్‌వ్యాలీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, డిప్లమా ప్రిన్సిపాల్ ప్రవీణ్, గ్రామ సెక్రటరీలు నవాజ్ శేష గిరిరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెదేపా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

వాల్మీకిపురం, డిసెంబరు 21 ప్రభాతవార్తః

అరాచక పాలన అంతానికి సైనికుల్లా తెదేపా కార్యకర్తలు పనిచేయాలని నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం వాల్మీకిపురం, చింతపర్తిలలొ నిర్వ హించిన రచ్చబండ కార్యక్రమానికి విచ్చేసిన కిశోర్‌కుమార్‌రెడ్డికి స్థానికులు పూల మాలలు వేసి హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన రచ్చబండ సమావేశాల్లో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొన సాగుతున్న అరాచకపాలన అంతానికి ప్రతి తెదేపా కార్యకర్త సైనికుల్లా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షేమం పేరుతో పన్నులు, చార్జీలు నిత్యా వసర సరుకుల ధరలను పెంచేసిన ఈ ప్రభుత్వ పెద్దలు సామాన్యుడిని నడ్డి విరు స్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ప్రజలు విసిగిపోయారని, రాబోవు ఎన్నికల్లో ప్రజలే వీరిని సాగనంపుతారన్నారు. కార క్రమంలో సర్పంచి మహిత, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కంభం నిరంజన్‌రెడ్డి, తెదేపా నాయకులు కష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, మాజీ ఎంపీపీ సయ్యద్‌బాషా, ద్వాకర నాథరెడ్డి పాల్గొన్నారు.

పాఠశాల మార్గమధ్యంలో నక్షత్రపు తాబేలు

పీలేరు, డిసెంబరు 21 ప్రభాతవార్తః

తనకు దొరికిన నక్షత్రపు తాబేలును తల్లిదండ్రులకు తెలిపి అటవీశాఖ అధికారులకు అప్పగించిన సంఘటన అన్నమయ్య జిల్లా పీలేరు మండలం జర్నలిస్టు కాలనీలో బుధవారం చోటుచేసుకుంది. వివరాలు జర్నలిస్టు కాలనీలో నివాసం ఉంటున్న దివిటీ వార్త ప త్రిక ఎడిటర్ ఎం. ప్రభాకర్‌రెడ్డి కుమారుడు ఎం.గుణాకర్‌రెడ్డి, కుమార్తె మోక్షితరెడ్డి పీలేరు బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. రోజులాగే పాఠశాల నుంచి ఇంటికి చేరు కునే క్రమంలో బుధవారం సాయంత్రం దారి మధ్యలో చెరువు కట్ట వద్ద నక్షత్రపు తాబేలు విద్యార్థుల కంటపడింది. విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపి రోడ్డుపై ప్రమాదకర పరిస్థితిలో ఉన్న నక్షత్రపు తాబేలును జాగ్రత్తగా తీసుకుని అటవీశాఖ అధికారు లకు సమాచారం అందించారు. ఎఫ్‌ఆర్‌ఓ రామ్లానాయక్ వెంటనే తన సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన పీలేరు అటవీశ్ఖ అధికారులు వచ్చి నక్షత్రపు తాబేలును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పరిసర అటవీ ప్రాంతంలో విడిచిపెట్టినట్లు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

కురబలకోట, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణకు మొక్కలను ప్రతి ఒక్కరూ నాటి సంరక్షించాలని గోల్డన్ వ్యాలీ విద్యాసంస్థల అధినేత ఎన్‌వి. రమణా రెడ్డి అన్నారు. బుధవారం సిఎం జన్మదిన వేడుకలను కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పచ్చతోరణ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణంలో మొక్కలను నాటారు. ప్రతిఒక్కరూ బాధ్యతత పచ్చతోరణం కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఫారెస్టు రైంజర్ ఆఫీసర్ మధుసూదన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒకొక్క మొక్కనునాటి సంరక్షించాలని కోరారు. మొక్కలను విరివిగా పంపిణీ చేసేందుకు నర్సరీల్లో ప్రభుత్వం సరఫరా చేస్తొందన్నారు. తెట్టు సర్పంచ్, కురబలకోట సర్పంచ్ నులక మనోహర్‌రెడ్డి, మనోహర్ కళాశాల ఆవరణంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో గోల్డన్‌వ్యాలీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, డిప్లమా ప్రిన్సిపాల్ ప్రవీణ్, గ్రామ సెక్రటరీలు నవాజ్ శేష గిరిరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లలు తప్పని సరిగా టీకాలు వేయించుకోవాలి

వాల్మీకిపురం, డిసెంబరు 21 ప్రభాతవార్తః

పిల్లలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని మండల వైద్యాధికారి నయూమ్ అన్నారు. బుధవారం మండలంలోని నగిరిమడుగు పీహెచ్‌సీ పరిధిలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుట్టిన శిశువు నుంచి మూడు సంవత్సరాలలోపు చిన్నారులకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సూచించారు. నగిరి మడుగు పీహెచ్‌సీ పరిధిలోని పలు గ్రామా లలో నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. కార్య క్రమంలో వైద్యసిబ్బంది లక్ష్మీదేవి ఏఎన్‌ఎమ్‌లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సిఎం జన్మదిన వేడుకలు

కురబలకోట, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

కురబలకోట మండలంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస ఆర్‌సిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. మట్లివారిపల్లెలో సిఎం చిత్రపటాన్ని ఏర్పాటు చేసి కేక్‌ను కట్‌చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మట్లి వారిపల్లె సర్పంచ్ సోమిరెడ్డి మాట్లాడారు. అనంతరం మొక్కలను నాటారు. కురబలకోట, అంగళ్ళు, ఎర్రబల్లి, కనసానివారిపల్లె గ్రామాల్లో సిఎం జన్మదిన వేడుకలను నిర్వహించారు. వివిధ రకాల మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో ఎంపిపి దస్తగిరిసాబ్, మండల ప్రత్యేక ఆహ్వానితులుబైసాని చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్. ఎంపిపి రమణారెడ్డి, ఆర్‌బికే ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ డిఆర్ ఉమాపతిరెడ్డి, మట్లివారిపల్లె సర్పంచ్ సోమిరెడ్డి, కనసానివారిపల్లె సర్పంచ్ ఆర్‌కె.క్రిష్ణారెడ్డి, అంగళ్లు సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, ఎర్రబల్లి సర్పంచ్ అనసూయ ఈశ్వర్, కురబలకోట సర్పంచ్ సుక్కా సుజాత, నాయకులు వాసుదేవరెడ్డి, క్రిష్ణారెడ్డి, ఎంపిటిసి ఆనందరెడ్డి పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది మెరుగైన సేవలు అందించాలి

కురబలకోట, డిసెంబర్ 21 ప్రభాతవార్త :

గ్రామ సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించి పనితీరును మెరుగుపరుచు కోవాలని అన్నమయ్య జిల్లా పంచాయితీ అదికారి ధనలక్ష్మి అన్నారు. బుధవారం కురబలకోట ఎంపిడిఓ కార్యాలయంలో గ్రామసెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. జగనన్న, స్వచ్ఛాసంకల్పం, పచ్చతోరణం కార్యక్రమాలను విధిగా నిర్వహించాలని కోరారు. కురబలకోట, అంగళ్ళు గ్రామాల్లోని చెత్త సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఆమె వెంట ఎంపిపి దస్తగిరిసాబ్, సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, డిఎల్‌పిఓ జయకుమార్, ఎంపిడిఓ దిలీప్‌కుమార్, ఈఓ పిఆర్‌డి అబ్దుల్ సుకూర్ పాల్గొన్నారు. అనంతరం ఆమె మొక్కలను నాటారు.

జగన్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి

కడప కార్పొరేషన్, డిసెంబరు 21, ప్రభాతవార్త:

ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారని 20వ డివిజన్ కార్పొరేటర్ వై.మాధవి, వైకాపా డివిజన్ ఇన్‌ఛార్జి వై.శ్రీరంజన్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం కడప రాజీవ్ పార్క్ వద్ద సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు తుమ్మల కుంట శివశంకర్, అహ్మద్ బాషా, జల్ల జగదీశ్వర్‌రెడ్డి, పాకా సురేష్, సుదర్శన్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, అర్జున్, మునిశేఖర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, విశ్వనాథరెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, సహదేవరెడ్డి, దండు లక్ష్మీనారాయణ, శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

కమలాపురం, డిసెంబరు 21, ప్రభాతవార్త:

కమలాపురం అనాథ బాలల క్షేత్రాలయంలో జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్ రెడ్డి ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి అనాథ బాలల మధ్య కట్ చేశారు. జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి క్షేత్రాలయంలో అనాథ బాలలకు అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నరేన్ రామాంజులరెడ్డి కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తసంగటిపల్లెలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి

పెండ్లిమర్రి, డిసెంబరు 21, ప్రభాతవార్త:

మండలంలోని కొత్తసంగటిపల్లె గ్రామంలో బుధవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకపాలన ఎక్కువైందని, త్వరలో వైసీపీ పాలనకు ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. రైతులకు ఎలాంటి సబ్సిడీ, డ్రిప్‌లు, ఇన్సూరెన్స్ అందలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం మాయ మాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, తెలుగు యువత రామగంగిరెడ్డి, మల్లేష్ రెడ్డి, కోటిరెడ్డి, బయన్న, అయ్యవార్‌రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

పెండ్లిమర్రి, డిసెంబరు 21, ప్రభాతవార్త:

మండలంలోని కొండూరు గ్రామంలో ఘనంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ వైస్‌ఛైర్మన్ బాలయ్య, కొండూరు గ్రామంలో మాజీ సర్పంచ్ రాజారెడ్డి ఆధ్వర్యంలో కేక్‌లు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ వేడుకల్లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవధాన్యాల పంటల విధానం - భూమికి సమృద్ధి ఆహారం

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 21, ప్రభాతవార్త:

నవదాన్యాల పంటలు సాగు విధానం భూమికి ఎంతో సమృద్ధి ఆహారమని ప్రకృతి వ్యవసాయ రాష్ట్ర రీసెర్చ్ పర్సన్ సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా లక్కిరెడ్డిపల్లె మండలం దప్పేపల్లె ఆర్‌బీకే పరిధిలోని కొండావాండ్లపల్లెలో బుధవారం రైతు సోమశేఖర్‌రెడ్డి ఇంటిలో జీవామృతాన్ని తయారు చేశారు. ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డి మాట్లా డుతూ కడప వైవీయూ గోశాల దగ్గర 15 టన్నుల ఘన జీవామృతం తయారు చేసి అవసరమైన రైతులకు ఇస్తున్నారన్నారు. అన్నమయ్య జిల్లా డీపీఎం రమేష్ బాబు రావు మాట్లాడుతూ ప్రతి రైతు తమ చుట్టూ దొరికే ప్రకృతి కషాయాలు ఎరువులు తయారు చేసుకొని పంటలకు సాగు చేసుకోవాలన్నారు. ఎటువంటి రసాయనాలు వాడకుండా ప్రకృతి సిద్ధంగా కషాయాలు గణ ద్రవ జీవామృతాలు పలు పంటలు విధానంలో పండించి అధిక దిగుబడి సాధిస్తున్నారన్నారు. కార్యక్రమంలో హరీష్‌రెడ్డి, పీఎం యశోధ, మాస్టర్ ట్రైనర్ కాంతమ్మ, సరస్వతి, గంగిరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, నాగార్జున, నాగమణి, లక్ష్మీదేవి, షాహీర్‌బాషా, ఐసీఆర్‌పీలు శివకుమార్, మహేంద్ర, వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.

టీబీ రోగులకు న్యూట్రీషన్ ఫుడ్ పంపిణీ

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 21, ప్రభాతవార్త:

రాయచోటి లయన్ క్లబ్ ఆధ్వర్యంలో దాతలు శ్యామసుందర్‌రెడ్డి, కీర్తిరెడ్డి ఆర్థిక సౌజన్యంతో లయన్స్ అధ్యక్షులు షేక్ మహ్మద్ లక్కిరెడ్డిపల్లె సీఐ వరప్రసాద్ చేతుల మీదుగా కమ్యూనిటీ ఆసుపత్రిలోని టీబీ రోగులకు బుధవారం న్యూటిషన్స్ ఫుడ్ అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు ప్రతి విషయంలోనూ పేదలకు ఆర్థిక సహాయం ఇతర సహాయాలు అంద జేయడం అభినందనీయమన్నారు. లక్కిరెడ్డిపల్లెలో కమ్యూనిటీ ఆసుపత్రిలోని టీబీ రోగులకు 2 నెలల పాటు రూ.600 విలువ చేసే పౌష్టికాహారాన్ని అందజేస్తున్నందుకు ఆసుపత్రి సిబ్బంది సూపరింటెండెంట్ నీలోఫర్ బేగం అభినందించారు. కార్యక్రమంలో లయన్ సభాధ్యక్షులు హరీష్, చంద్ర, వెంకట చలపతి, నందిని ట్రావెల్స్ వినోద్‌కుమార్ నాయక్, డాక్టర్లు సులోచన, శ్రీని వాస్‌రెడ్డి, సుభాషిని, ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాద్, సూపర్‌వైజర్ హరి, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాల వేలం పాట

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 21, ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అక్రమ నాటు సారా, వివిధ రకాల కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను వాహనాలు గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ ఆవరణ ముందు వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు ఉదయం 10 గంటలకు లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ స్టేషన్ నందు హాజరు కావాలని తెలిపారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో గుడిపాడు విద్యార్థి ప్రతిభ

దువ్వూరు, డిసెంబరు 21, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం, భారత సైన్స్ టెక్నాలజీ శాఖ విద్యార్థుల్లో సైన్స్ పట్ల మక్కువ పెంచేందుకు నిర్వహించే అతి పెద్ద సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో గుడిపాడుకు చెందిన శంకరాచార్య హైస్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థి శ్రీకాంత్‌రెడ్డి జిల్లాలో 2వస్థానం పొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు కరస్పాండెంట్ మూలె రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ఇటీవల కడపలో జరిగిన పోటీలో విద్యార్థి ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు శ్రీకాంత్‌రెడ్డి హాజరవుతారన్నారు. విద్యార్థిని పాఠశాల సిబ్బంది, గుడిపాడు ప్రజలు అభినందించారు.

విద్యార్థులకు 374 ట్యాబ్‌లు మంజూరు

దువ్వూరు, డిసెంబరు 21, ప్రభాతవార్త:

మండల పరిధిలోని 13 జిల్లా పరిషత్ హైస్కూళ్లలో 8వ తరగతి చదువుతున్న 374 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు మంజూరైనట్లు మండల విద్యాశాఖాధికారి శివజ్యోతి తెలిపారు. దువ్వూరు జిల్లా పరిషత్‌కు 66, కస్తూర్బాకు 40, మాచనపల్లెకు 51, గుడిపాడుకు 41, పుల్లారెడ్డిపేటకు 34, నీలలాపురం 28, చల్లబసాయపల్లెకు 34, చింతకుంటకు 26, పెద్దజొన్నవరం, ఎడమడక, నేలటూరు తదితర పాఠశాలలకు కూడా ట్యాబ్‌లు మంజూరైట్లే తెలిపారు. వీటిని త్వరలో 8వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేస్తామన్నారు.

వైసీపీ మైనార్టీ నాయకునికి సన్మానం

కడప ఏడురోడ్లు, డిసెంబరు 21, ప్రభాతవార్త:

వైసీపీ మైనార్టీ నాయకుడు అలీ నవాజ్‌ఖాన్ పార్టీకి అందిస్తున్న సేవలతో పాటు సామాజిక సేవలను అందిస్తున్నందుకు గాను వైసీపీ నాయకులు బుధవారం అలీ నవాజ్‌ఖాన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గౌసీబాషా (చాక్లెట్), అలీ అక్బర్, యూనుస్ పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయ సాధనలో సీఎం వైఎస్.జగన్

కడప కార్పొరేషన్, డిసెంబరు 21, ప్రభాతవార్త:

గాంధీజీ ఆశించిన గ్రామ స్వరాజ్య నినాదానికి అనుకూల రీతిలో గ్రామ సచివాలయ వ్యవస్థను సీఎం వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి అందుబాటులోకి తీసు కొని వచ్చారని కడప మార్కెట్ యార్డు డైరెక్టర్ వి.గోపాలకృష్ణ అన్నారు. సచివాలయాల ద్వారా సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. ఏపీ సీఎం జగన్ పుట్టిన రోజును పురస్కరించుకొని బుధవారం కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా సీఎం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు.

రాష్ట్రంలో మ

ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

తంబళ్లపల్లె, డిసెంబరు 21, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో బుధవారం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర ఆధ్వర్యంలో క్రాస్ రోడ్డులో దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూజలు నిర్వహించి అనంతరం సీఎం చిత్రపటం ముందు కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సీఎం పేరుపై పాలు, పండ్లు, రొట్టెలు రోగులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి, ఎంపీటీసీలు కరీం, సరోజమ్మ, కోఆప్షన్ మెంబర్ జమాల్ బాషా, వైకాపా మండల మాజీ అధ్యక్షుడు తాళ్ల చంద్రశేఖర్, ఎర్రగుండ్లపల్లి శివారెడ్డి, సర్పంచులు నీలూఫర్, శ్రీనివాసులు, మౌలాలి, అలీ అహ్మద్, తులసీనాయక్, కోటిరెడ్డి పద్మనాభరెడ్డి, ములకల చెరువు మార్కెట్ కమిటీ ఛైర్మన్ సురేంద్ర, మండల ప్రత్యేక ఆహ్వానితులు చిన్నరెడ్డి, మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు దుస్తులు పంపిణీ

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా బుధవారం 40మంది మానసిక దివ్యాంగులకు స్కూల్ యూనిఫామ్‌ను కొనిరెడ్డి ఫౌండేషన్ ద్వారా కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి దివ్యాంగులకు బహుకరించారు. కార్యక్రమంలో మదర్ థెరిస్సా సేవ సమితి అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్, వికాస్ విహార్ ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ, లక్ష్మి, భాష, అల్తాఫ్, కాజా దివ్యాంగుల పిల్లలు పాల్గొన్నారు.

మళ్లీ వైఎస్‌జగన్నే ముఖ్యమంత్రిని చేయాలి

పెద్దమండ్యం డిసెంబర్ 21 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలని వైసీపి నాయకులు, సర్పంచులు, ఎంపిటీపీలు, కార్యకర్తలు నినాదాలు చేశారు. బుధవారం జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్‌కట్ చేశారు. ఈసందర్భంగా ఎంపిపి పూర్ణ చంద్రికా రమేష్, సర్పంచ్‌బాషా, ఎంపిటీసిజయరాం మాట్లాడుతూ రాష్ట్రంలోనే ద్వారకన్నను అఖండ మెజార్టీతో గెలిపించిన తంబళ్ళపల్లె నియోజకవర్గం ప్రజలు అదేరీతిలో మళ్ళీగెలిపించి జగన్‌కు గిప్టుగా అందించాలన్నారు. ప్రతి ఒక్కరికీ కులమతాలకు అతీతంగా సంక్షేమపథకాలు అందించిన ఘనత మన జగనన్నదేనని ఎంపిపి అన్నారు. మండలం మరింత అభివృద్ధి చెందాలంటే మళ్ళీ జగన్ ముఖ్యమంత్రి కావాలని పిలుపు నిచ్చారు.

సచివాలయంలో సిఎం జన్మదిన వేడుకలు

గుర్రంకొండ, డిశెంబర్ 21, ప్రభాతవార్త

స్థానిక సచివాలయంలో బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 50 వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. కార్యక్రమం గుర్రంకొండ సర్పంచ్ మెహర్‌తాజ్ జమీర్‌అలీ ఖాన్ అధ్వర్యంలో నిర్వహించారు. సచివాలయం ముందు కేక్ కట్ చేశారు. అనంతరం నాయకులు జమీర్‌అలీఖాన్, ఎంపిటిసి ఖధీర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి చేకూరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నాయిని శివశంకర్, ఉపసర్పంచ్ సుమలత, కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి, మనికుమార్, నిసార్ వాలంటీర్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిఎం జగన్ జన్మదిన వేడుకలు

మదనపల్లె, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలు బుధవారం పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ మైదానం లో ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి విద్యార్థులకు, మహిళలకు పంచిపెట్టారు. అనంతరం ఎమ్మెల్యే రక్తదాన శిబిరం ప్రారంభించి రక్తదానాన్ని చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదలు, విద్యార్థులు, వృద్ధులు, వివిధ కులవృత్తుల వారికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ మనూజా, వైస్ ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌అజాం, జడ్పిటిసిలు ఉదయ్‌కుమార్, సిహెచ్. రామచంద్రారెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైకాపా నాయకులు దండు రామాంజులు, శీలం రమేష్, వక్ఫ్‌బోర్డు జిల్లా ఛైర్మెన్ ఎస్ఎ.కరీముల్లా పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేశారు. బెంగుళూరు రోడ్డులోని కేఎంఆర్ కాంప్లెక్స్ వద్ద వైకాపా నాయకులు కనుగొండ మద్దిరెడ్డి, కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి, కౌన్సిలర్ గిరిజా సాయిశేఖర్‌రెడ్డి కేక్‌కట్ చేశారు.

కొనిరెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రొద్దుటూరు డిసెంబర్ 21, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ పుట్టినరోజు సందర్భంగా బుధ వారం ఉదయం ప్రొద్దుటూరు మండలం కొత్త పంచాయతీ కార్యాలయం పరిధిలో సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వ ర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి పంచాయతీ పరిధిలోని పలువురు స్వచ్ఛందంగా పాల్గొని రక్త దానం చేయగా, సర్పంచ్ కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొనిరెడ్డి మాట్లాడుతూ 50వ పుట్టినరోజు జరుపు కుంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ముందుగా శుభాకాంక్షలు తెలియ జేస్తూ, రక్తదాన శిబిరానికి వచ్చిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్య క్రమంలో గుంటూరు ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పాపా రావు పలువురు ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, జగన్ అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీవేంకటరమణ కల్యాణ మహోత్సవం

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 21, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు మండల పరిధిలోని ఉప్పరపల్లె ఆశ్రమంలో శ్రీసద్గురు సమర్థ నారాయణ ఆశ్రమంలో బుధవారం శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ వేంకటరమణ స్వామివారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అన్నదాన కార్యక్రమం ఆశ్రమ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. భక్తులందరినీ ఆశ్రమాధిపతి గోపాలస్వామి ఆశీర్వదించారు.

టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా హనీఫ్

కలికిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :

టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా కలికిరి మండల మైనార్టీ జేఏసి అధ్యక్షు షేక్ హనీఫ్‌ను ఆపార్టీ జాతీయ అధ్యక్షులు ఆదేశాల మేరకు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెంనాయుడు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో టిడిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన హనీఫ్ మాట్లాడతూ తన నియామకానికి టిడిపి ప్రధానకార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి కృషి చేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం నగిరిపల్లి స్వగృహంలో హనీఫ్ కిషోర్‌కుమార్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. దీంతో కిషోర్‌కుమార్ రెడ్డి హనీఫ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయానికి తన వంతు కృషిచేస్తానన్నారు. పీలేరు నియోజకవర్గంలో కిషోర్‌కుమార్‌రెడ్డిని ఎమ్మెల్యేగా అత్యంత మెజార్టీతో గెలిపించేదానికి కృషి చేస్తానని తెలిపారు. ఆయన ఎంపిక పట్ల మర్రికుంటపల్లె సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, హర్షం వ్యక్తం చేశారు.

అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పది : డిపిఎంఓ

కలికిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త :

సమాజంలో అన్ని దానాలకన్నా రక్తదానం గొప్పదని అన్నమయ్య జిల్లా డిపిఎంఓ డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. బుధవారం జేఎన్‌టియు కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ అపర్ణ, ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన మెగారక్తదాన శిబిరాన్ని డిపిఎంఓ ప్రారంభించారు. ఈ శిబిరంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ మాట్లాడుతూ ఒక రక్తపు బిందువు ఓ ప్రాణాన్ని కాపాడుతుందని విద్యార్థులు రక్తదానం చేయడం ద్వారా అత్యవసర సమయంలో ఇతరుల ప్రాణాలను కాపాడువచ్చునని ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ అపర్ణ మాట్లాడుతూ ఈ మెగా రక్తదాన శిబిరం యూత్ రెడ్ క్రాస్ సహకారంతో నిర్వహించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ రెడ్‌క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ చిరంజీవి, కళాశాల వైస్.ప్రిన్సిపాల్ సుభాస్, మేడికుర్తి వైద్యాధికారి చిన్నరెడ్డప్ప విద్యార్థులు పాల్గొన్నారు.

కలికిరిలో సిఎం జన్మదిన వేడుకలు

కలికిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

మండలంలో బుధవారం మండల ఎంపిపి వేంపల్లి నూర్జాహన్, మండల జడ్పిటిసి పద్మజ లోకవర్ధన్, వైసిపి నాయకులు ఆధ్వర్యంలో సిఎం జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలికిరి క్రాస్ నాలుగురోడ్ల కూడలిలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిచే కేక్‌కట్ చేయించి సంబరాలు జరుపుకొన్నారు. అనంతరం మండల వైసిపి యువనాయకులు బాలాజి ఆధ్వర్యంలో కలికిరి ప్రభుత్వా సుపత్రికి వెళ్ళి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు సతీష్‌రెడ్డి, వైసిపి జిల్లా కార్యదర్శి వి.హరి, గుట్టపాళ్యం సర్పంచ్ వెంకటరెడ్డి, విద్యార్థి విభాగం నాయకులు నరేష్, వైసిపి యువనాయకులు శ్రావణ్‌కుమార్, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సృజనాత్మక సాంస్కృతిక పోటీల్లో జ్ఞానాంభ విద్యార్థులు

మదనపల్లెక్రైం, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సృజనాత్మక సాంస్కృతిక పోటీల్లో మదనపల్లె జ్ఞానాంభిక డిగ్రీ కళశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు జోన్లల్లో నిర్వహించిన ఈ పోటీల్లో తిరుపతిలో నిర్వహించిన పోటీల్లో అర్హత సాధించారు. జ్ఞానాంభిక కళాశాల విద్యార్థులు విజయవాడలో తుమ్మల కళాక్షేత్రంలో టూరిజంశాఖ మంత్రి రోజా సమక్షంలో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్నారు. లంబాడి నృత్యంలో ఉత్తమ ప్రతిభ కనపరచి ప్రథమ స్థానంలో నిలిచినట్లు కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్ తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రమాదేవి, డ్యాన్స్ మాస్టర్ సురేష్ అభినందించారు.

మరిదిపై వదిన హత్యాయత్నం

మదనపల్లెక్రైం, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

ఇంటిముందు మట్టివేశారని కోపంతో మరిదిపై వదిన కత్తితో దాడి చేసిన సంఘటన బుధవారం చౌడేపల్లిలో జరిగింది. చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం షికారిపాలెంకు చెందిన మల్లేష్ కుమార్ (35) అన్న జాన్‌బాబులకు అస్థితగాదాలు ఉన్నాయి. ఈ విషయంపై తరచూ వారు ఘర్షణ పడేవారు. సోమవారం ఆగ్ర హించిన జాన్‌బాబు భర్యా పరిమళ, మల్లేష్‌కుమార్ ఇంటి ముందర మట్టివేసి ఉండడంతో ఘర్షణ పడ్డారు. ఆ సమయంలో పరిమళ కత్తితో మరిదిపై కత్తితో దాడికి పాల్పడింది. దాడిలో గాయపడిన మల్లేష్ మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. చౌడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు ద్విచక్రవాహనాలు ఢీ...ముగ్గురికి గాయాలు

మదనపల్లెక్రైం, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీ కొని ముగ్గురు గాయపడ్డారు. ఈ సంఘటన నిమ్మనపల్లె మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు వాల్మీకిపురం మండల చింతపర్తి ఎర్రగుంట్లబావి గ్రామానికి చెందిన రమణ (35) ద్విచక్రవాహనంలో బోయకొండకు వెలుతుండగా నిమ్మనపల్లె మండలంలోని బండ్లపై వద్ద ఎదురుగా ద్విచక్రవాహనం రావడంతో రెండు వాహనాలు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో రమణతోపాటు పారేసువారిపల్లెకు చెందిన బాలాజి (16), దినేష్(14)లు గాయపడ్డారు. వీరిని స్తానికులు మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. నిమ్మనపల్లె పోలీసులు విచారణ చేస్తున్నారు.

23 పుట్‌బాల్, బాల్ బ్యాట్‌మెంటన్ జట్లు ఎంపిక

మదనపల్లెక్రైం, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

పుట్‌బాల్, బాల్‌బ్యాట్‌మెంటన్ జిల్లా జట్ల ఎంపిక ఈనెల 23న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతుందని స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ రామ తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 23న అండర్-14, అండర్-17 జిల్లా జట్లును ఎంపిక జరుగుతుందన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఉదయం 9గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చేరుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీలు ఎస్.బాబు, వి.సురేష్‌బాబు పాల్గొన్నారు.

భట్రాజుల సమస్యలు తీరుస్తాం

రామసముద్రం, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

ఏపి భట్రాజుల సంఘం తరుపున ముఖ్యమంత్రికి పొగడ్తలుపై విన్నవించడంతో వారికి పొగడ్తలు అన్న పదాన్ని ప్రభుత్వం నిషేదించినట్లు భట్రాజులు అవమానపరచరాదంటూ ఏపి వైఎస్ఆర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పరెడ్డి తెలిపారు. సంఘ సమస్యలు, కులానికి జరుగుతున్న అన్యాయాన్ని లేళ్ళ అప్పిరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించినముఖ్యమంత్రి జిఓ విడుదల చేయడంతో ఈసంఘం తరపున అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర భట్రాజు సంఘం ప్రధాన కార్యదర్శి పి.లేపాక్షి ఈశ్వర్‌రాజు, పుల్లమ్మరాజు, పి.జనార్ధన్‌రాజు, పి హరిత యుగంధర్‌రాజు, పిఎస్ రాజు. నరసింహారాజు. వళ్ళాల వేణుగోపాల్ రాజు, వెంకటేశ్వరరాజు, చంద్రశేఖర్‌రాజు పాల్గొన్నారు.

ఒడిబియ్యం తరతరాల సాంప్రదాయం

ప్రొద్దుటూరు డిసెంబర్ 21, ప్రభాతవార్త

కుటుంబ వ్యవస్థలో ఆడపడుచులు ఆనందంగా సుఖ సంతోషాలతో జీవనం నడపడానికి అండగా మేమున్నామని భరోసా కల్పించే తరతరాల కుటుంబ సాంప్రదాయం ఒడి బియ్యం కార్యక్రమమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ జన్మదినం సందర్భంగా స్థానిక శ్రీదేవి కళ్యాణ మండపంలో సుమారు 1000 మంది ఆడపడుచులకు ఎమ్మెల్యే రాచమల్లు దంపతులు బుధవారం ఒడిబియ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నియోజక వర్గంలోని 1000 మంది ఆడపడుచులకు చీర సారెతో ఒడిబియ్యం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైసిపి మహిళా నేతలకు నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అనంతరం ఆడ పడుచులకు చీర సారే పెట్టి ఒడిబియ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి నాగరాజు మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి మండలాధ్యక్షులు శేఖర్ యాదవ్ వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి కౌన్సిలర్ ఓబులరెడ్డి సీనియర్ నాయకులు కాకర్ల నాగశేషారెడ్డి శౌరి సుబాష్‌రెడ్డి బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్లు రసపుత్ర రజిని, మురళి జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి దస్తగిరి ఎమ్మార్పీఎస్ స్టేట్ కన్వీనర్ సుధాకర్ మాదిగ పాల్గొన్నారు.

అట్టహాసంగా జగనన్న జన్మదిన వేడుకలు

జమ్మలమడుగు, డిసెంబరు 21, ప్రభాతవార్త:

సీఎం జగన్ జన్మదినం సందర్భంగా బుధవారం ఉదయం 9 గంటలకు జమ్మలమడుగు పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అధ్యక్షతన కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు వైసీపీ నాయకులు అభిమానులతో కలిసి పట్టణంలోని పురవీదుల గుండా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులను బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. వంద మందికి పైగా యువకులు రక్తదానం చేశారు. ప్రొద్దుటూరు రోడ్డులోని కాంబెల్ ఆసుపత్రిలో మెడికల్ సూపరిం టెండెంట్ డా.అగస్టీయన్ రాజు ఆధ్వర్యంలో సీఎం జన్మదిన కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కౌన్సిలర్ ముల్లాజానీ, రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్‌పర్సన్ గౌస్‌లాజం, హస్తకళల అభివృద్ధి కమిటీ ఛైర్‌పర్సన్ బడిగించల విజయలక్ష్మి, గౌరీనాథ్‌రావు, పోచిరెడ్డి సింగరయ్య, కోఆప్షన్ సభ్యులు దఫెదార్ ఫయాజ్‌బాషా, వైసీపీ నాయకులు బడిగించల చంద్రమౌళి, ఉప్పలపాటి యోబు, యువ నాయకులు ముస్తాక్ అహ్మద్, వసీం ఖాజాహుసేన్, ఆసీఫ్, మాలిక్, 17వ వార్డు వైసీపీ ఇన్‌ఛార్జి బేపారి షామీర్ అలీ, నాయకులు మలికిరెడ్డి హనుమంతరెడ్డి, సీనియర్ వైసీపీ నాయకులు సింగం సుధాకర్‌రెడ్డి, నరసిం హులు, చంద్రారెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు బేపారి మహ్మద్ రఫీ, తాజుద్దీన్, ఫయాజ్‌బాషా పాల్గొన్నారు.

నేడు ఛండీ హోమం

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 21, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు మండల పరిధిలోని ఉప్పరపల్లె ఆశ్రమంలో శ్రీసద్గురు సమర్థ నారాయణ ఆశ్రమంలో గురువారం ఉదయం 9 గంటలకు బహుళ సతుర్థశి సందర్భంగా ఛండీ హోమం నిర్వహించడం జరుగుతుందని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. భక్తులందరూ పాల్గొని అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఈ సందర్భంగా కోరారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

జమ్మలమడుగు, డిసెంబరు 21, ప్రభాతవార్త:

క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా రాయలసీమ స్థాయి లెదర్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను జమ్మల మడుగు సీఎస్ఐ యూత్ బుధవారం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి, సీఎస్ఐ రాయలసీమ దయాసిస్ ఆఫీస్ బేరర్స్ సాల్మోన్‌బాబు, మేరీకుమార్, వినయ్‌కుమార్‌బాబు, యూత్‌లీడర్ ప్రశాంత్ పాల్గొన్నారు. అనంతరం భూపేష్ రెడ్డి కేక్ కట్ చేసి అడ్వాన్స్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి టాస్ వేసి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శివనాథ్‌రెడ్డి, జమ్మలమడుగు తెదేపా మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీ నాయకుడి హత్య దుర్మార్గం

జమ్మలమడుగు, డిసెంబరు 21, ప్రభాతవార్త:

జమ్మలమడుగు తెదేపా కార్యాలయంలో బుధవారం ముస్లిం మైనార్టీ నాయకులు విలేకరులతో మాట్లాడుతూ 20వ తేదీ నరసరావుపేటలో ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ ఇబ్రహీంను అతి కిరాతకంగా హత్య చేయడం చాలా బాధాకర మన్నారు. ముస్లిం మైనార్టీ మసీదు స్థల విషయంలో ప్రాణాలు కోల్పోయిన ఇబ్రహీం కుటుంబాన్ని ఈ ప్రభుత్వం ఆదుకోవాలి. ఈ ప్రభుత్వంలో మైనార్టీలకు, సామాన్య ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. హత్యకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఖదీర్, రఫీ, ఎంఎం బాషా, నజీర్, జింకల బాషా, సర్దార్, మహబూబ్‌బాషా మున్నా, జిలాన్, దాదాపీర్ పాల్గొన్నారు.

బస్ షెల్టర్ ప్రారంభించిన ఎమ్మెల్యే

చాపాడు డిసెంబర్ 21, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మైదుకూరు ప్రధాన రహదారి లక్ష్మీ పేటగ్రామం వద్దబుధవారం బస్సు షెల్టర్ను మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ప్రారంభించారు. లక్ష్మీ పేట గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ. కొండా రెడ్డి కుటుంబ సభ్యులు తమ సొంత ఖర్చుతో నాలుగు లక్షలు వెచ్చించి. ముఖ ద్వారంతో పాటు. బస్సుషెల్టర్ నిర్మించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కర్నాటి శ్రీవిద్య. మండల అధ్యక్షుడు టి లక్ష్మయ్య. వ్యవసాయ సలహా సంఘం సభ్యుడు నారాయణరెడ్డి. చెప్పాడు వైసిపి కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి. వైకాపా నాయకులు శాంతరాజుచియ్యాపాడు గ్రామ సర్పంచ్ వెంకట శివప్రసాద్. సామాజిక కార్యకర్త సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

వైకాపాలో మైనార్టీలకు రక్షణ కరువు

మదనపల్లె, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

వైకాపా ప్రభుత్వంలో మైనార్టీలకు రక్షణ కరువైందంటూ మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తెలిపారు. బుధవారం 19వ వార్డులో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి పుట్టినరోజు వేడుకలు సందర్భంగా కేక్‌కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మైనార్టీ నాయకులు వైకాపా ప్రభుత్వరలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నరసారావుపేటలో టిడిపి కార్యకర్తను దారుణంగా హత్య చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో రాజంపేట అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్, టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ఎ.మస్తాన్, భవానీ ప్రసాద్, రాటకొండ మధుబాబు, లతీఫ్, జయమ్మ పాల్గొన్నారు.

పాస్టర్ల మధ్య సీఎం జన్మదిన వేడుకలు

కడప వైద్య విభాగం, డిసెంబరు 21, ప్రభాతవార్త:

కడప నగరం డిప్యూటీ సీఎం క్యాంప్ ఆఫీస్‌లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 50వ పుట్టిన రోజు వేడుకలు పాస్టర్ల మధ్య డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు, డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ ఛైర్మన్ పులి సునీల్‌కుమార్‌ల ఆధ్వర్యంల

తిరుమలకు పాదయాత్ర

బద్వేలు రూరల్, డిసెంబరు 21 ప్రభాతవార్త :

తిరుమలలో వెలసిన కలియుగ ప్రత్యక్ష దైవం అయిన శ్రీ వేంకటేశ్వర స్వామికి మొక్కు తీర్చుకునేందుకు వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు వంకెల పోలిరెడ్డితో పాటు పలువురు వైకాపా నాయకులు పాదయాత్ర ద్వారా బద్వేలు మండలంలోని గొడుగునూరు నుండి తిరుమలకు బయల్దేరారు. పాదయాత్రకు మద్దతుగా ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, యద్దారెడ్డి, పుత్తా శ్రీరాములు, పంగా చెన్నకృష్ణారెడ్డి, పోతిరెడ్డి గంగిరెడ్డి, భూమిరెడ్డి ఓబుల్ రెడ్డి, బోవిళ్ళ నందగోపాల్ రెడ్డి, సిద్దవటం పెద్దపల్లె పంచాయతీ కార్యదర్శి ఎద్దుల ప్రసాద్ రెడ్డితో పాటు పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ పాదయాత్ర విజయవంతం కావాలని తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. పాదయాత్ర చేపట్టిన పలువురు వైసీపీ నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామీణ సంక్షేమ పథకాలు మెరుగైన కారణంగా తిరుమల పాదయాత్ర చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసి వంకెల పోలిరెడ్డి, సర్పంచ్ వంకెల జయరామిరెడ్డితో పాటు పలువురు వైసీపీ నాయకులు, గ్రామ ప్రజలు పాదయాత్రగా బయల్దేరి వెళ్ళారు.

ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా పండ్లు పంపిణీ

బద్వేలు రూరల్, డిసెంబరు 21 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కడప నగరంలోని అపూర్వ కళ్యాణ మండపం నందు కేక్ కట్ చేసి, అనంతరం రక్తదాన శిబిరం, వైఎస్సార్ క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడంతో పాటు పండ్లు పంపిణీ కార్యక్రమం వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం అంజాద్ బాష, కడప మేయర్, జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి చేతుల మీదుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధికై ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని, వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ రథసారథి సీఎం జగన్

– అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 21, ప్రభాతవార్త:

సంక్షేమ పథకాల రథసారథి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్యలు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా బుధవారం మండలంలోని స్థానిక ఎంపీపీ నివాసంలో వైసీపీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వారడ్డు మెంబర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. సందర్భంగా యువత పెద్దఎత్తున పాల్గొని సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ జేజేలు పలికారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ వాలంటీర్ల ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తూ సీఎం ఏ రాష్ట్రంలో లేని విధంగా జనరంజక పాలన సాగిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, గంగమ్మ, ఆలయ ఛైర్మన్ నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మన్ షాజహాన్, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి, లక్ష్మీనారాయణ, జగన్‌మోహన్‌రెడ్డి, శంకర్ నాయుడు, సర్పంచులు వెంకట నారాయణరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకట రమణ, రమణయ్య, మాజీ సర్పంచులు రామచంద్ర, కొండా ప్రసాద్‌రెడ్డి, దుర్గయ్య, ఉపసర్పంచ్‌లు రాజారెడ్డి, రాజబాబు, వైసీపీ మైనార్టీ నాయకులు నన్నే సాబ్, గోర, చాన్‌బాషా, సాహెబ్, నబీ, సెల్వరాజ్, మల్లీ, తోటం శెట్టి వరుణ్‌కుమార్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం

-మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్‌రాయుడు

వీరబల్లి.డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండలంలో వంగిమళ్ల దిగువ రాచపల్లి పంచాయతీలలో ఉండే రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని రాజంపేట నియోజకవర్గపు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయుడు తెలిపారు. బుదవారం వంగిమళ్ల తెలుగుదేశం పార్టీ నాయకులుతో ఆయన సమావేశం అయ్యారు. అక్కడ స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఇక్కడ ప్రభుత్వం అనుమతితో హైపవర్ ప్రాజెక్ట్ నిర్మిస్తున్నారని, దీని వలన రైతులు భూములు తీసుకోవడం జరుగుతున్నది. నీటితో పంపు చేసి కరెంట్‌ను తయారు చేస్తారని తెలిపారు. ఇక్కడ రైతులు భూములు మీద ఆదారపడి జీవనం సాగిస్తున్నారు. భూములు లాక్కుంటే జీవనం ఆదారం లేకుండా పోతుందని తెలిపారు. వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు, మాజీ సర్పంచ్ కోళ్ల వెంకటరమణ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా పక్కా గృహాలు

దువ్వూరు, డిసెంబరు 21, ప్రభాతవార్త:

కులం, మతం, జాతి, పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ సీఎం జగన్ స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించారని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో పేదల కోసం ప్రభుత్వం నిర్మించిన జగనన్న కాలనీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కళను నెరవేర్చిన ఏకైక సీఎం జగన్ అని, రాష్ట్రంలో ఇళ్లు లేని పేదవారు ఉండకూడదని సీఎం జగన్ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో 1700 జగనన్న కాలనీలను నిర్మిస్తోందని అందులో భాగంగా దువ్వూరు మండలంలో గుడిపాడు, చింతకుంట, ఎడమడక, దువ్వూరులో జగనన్న కాలనీలు నిర్మిస్తున్నారు. కాలనీలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని అలాగే ప్రభుత్వానికి జగనన్న కాలనీలు మానస పుత్రికలన్నారు. కోట్లాది మంది ప్రజల గుండెల్లో పక్కా గృహాలు నిర్మించడంతో జగన్ చిరస్థాయికిగా నిలిచిపోతారన్నారు. జగనన్న కాలనీలో ముఖ్యమంత్రి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి పలువురి లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జడ్పీటీసీ ఏరువ కృష్ణయ్య, సర్పంచ్ మహబూబ్‌బాషా, ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి, మండల స్థాయి అధికారులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

జీవనజ్యోతి ఆనంద నిలయంలో అన్నదానం

ఓబులవారిపల్లె, డిసెంబరు 21, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లెలోని జీవన జ్యోతి ఆనంద నిలయంలో వైసీపీ నాయకులు తదితర ఉపాధ్యాయుల ఆద్వర్యంలో జగన్ జన్మదిన వేడుకల్లో భాగంగా కార్యనిర్వాహకులు సుబ్రమణ్యం అధ్యక్షతన వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. జగనన్న ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు నిర్వహించి అనంతరం అన్నదానం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ రథసారథి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి

– ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ

బద్వేలు అర్బన్, డిసెంబరు 21 ప్రభాతవార్త :

సంక్షేమ రథసారథి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి అని ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మైదుకూరు రోడ్‌లోని పత్తివారి మైదానంలో మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, వైఎస్సార్ సీపీ ఐటి వింగ్ అంబవరం భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా రక్తదాన శిభిరాన్ని ప్రారంభించి, అనంతరం గత 10 రోజుల నుండి ఐటి వింగ్ అంబవరం భాస్కర్ రెడ్డి వారి సహకారంతో శివానంద రెడ్డి, ముత్యాల కౌషిక్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డిల ఆధ్వర్యంలో వివిధ కళాశాలల విద్యార్థులతో చేపట్టిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులను అందజేసి, అనంతరం భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ మాట తప్పని, మడమ తిప్పని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కులాలు, మతాలు, పార్టీలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. అవ్వా తాతలకు నూతన సంవత్సరం కానుకగా 2750 రూపాయలు పింఛన్ పెంపుదల చేసి ప్రతి ఇంటికి పెద్ద మనుమడిగా అండగా నిలిచారన్నారు. బద్వేలు నియోజకవర్గ అభివృద్ధిని పులివెందులకు ధీటుగా చేసేందుకు ఎంతగానో కృషిచేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, వైఎస్సార్ సీపీ ఐటి వింగ్ అంబవరం భాస్కర్ రెడ్డి, స్టేట్ డైరెక్టర్లు సుందరరామి రెడ్డి, అల్లా బకాష్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు గోపాలస్వామి, సాయి కృష్ణ, మార్కెట్ యార్డు ఛైర్మెన్ పుత్తా లక్ష్మీదేవి, వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి, మాజీ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ కల్లూరు రమణారెడ్డి, బోడపాడు రామసుబ్బారెడ్డితో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను అనతి కాలంలోనే అమలుచేసి ప్రజలందరి ఆదరాభిమానాలు పొందారన్నారు.

ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

పలు దేవాలయాల్లో పూజలు

ఓబులవారిపల్లె, డిసెంబరు 21, ప్రభాతవార్త:

ఏపీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె, పుల్లంపేట, పెనగలూరు, కోడూరు, చిట్వేలి మండలాల్లో ఘనంగా ఎమ్మెల్యే కొరముట్ల, ఏపీ టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయికిశోర్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల నాగమ్మ, వైసీపీ నాయకులు ఆయన చిత్రం పటం వద్ద కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అన్ని విధాలా ఆయురారోగ్యాలతో ఉండాలని పలు దేవాలయాల్లో పూజలు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జగన్ పుట్టిన రోజు వేడుకలు అంబరాన్ని అంటాయి. రాష్ట్రాన్ని సీఎం అభివృద్ధి పథంలో నడిపిస్తూ దేశానికే ఆదర్శనీయం అన్నారు. ఇలాంటి సీఎం తిరిగి మళ్లీ ఎన్నికల్లో విజయం సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. పలువురు పలు చోట్ల రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, సర్పంచ్‌లు నూకా జయపాల్‌రెడ్డి, ముక్కా రమేష్‌రెడ్డి, ఈశ్వరయ్య, కార్యకర్తలు, ఎంపీటీసీలు గిరిబాబునాయుడు, వైసీపీ నాయకులు కృష్ణారెడ్డి, కొత్తనరసింహులు, పున్నాటి రామసుబ్బారెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, ప్రేమ్‌కుమార్, నరసింహారెడ్డి, వైసీపీ నాయకులు సుబ్రమణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో ఘనంగా సీఎం పుట్టినరోజు వేడుకలు

వేంపల్లె, డిసెంబరు 21, ప్రభాతవార్త :

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు బుధవారం వేంపల్లెలో ఘనంగా నిర్వహించారు. వైకాపా మండల యూత్ కన్వీనరు రవిశంకర్‌గౌడ్, వార్డు సభ్యులు నరసింహగౌడ్ ఆధ్వర్యంలో రాజీవ్‌నగర్ కాలనీలోని మదర్‌థెరిస్సా అనాథ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం, స్వీట్లు పంపిణీ చేశారు. కేకు కత్తిరించి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంగరాజు, బిజిఎస్ సునీల్, విష్ణువర్ధన్‌రెడ్డి, శంకర్, లోక, భాస్కర్‌బాబు, ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలోని మఠంవీధిలో ఉన్న బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మాజీ సర్పంచి రామలింగయ్య కుమారుడు శరత్‌బాబు ఎల్ఈడీ టీవీ, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, ఏపీఐఐసి డైరెక్టరు కె.చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, హజ్‌హౌస్ కమిటి డైరెక్టరు మునీర్‌బాషా, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ ఆస్టల్ వార్డన్ సుజాత, అలిరెడ్డిపల్లె గ్రామ మాజీ సర్పంచి నాగసుబ్బారెడ్డి, మానవత సంస్థ అధ్యక్షుడు కావలి క్రిష్ణతేజ, ప్రతినిధులు సమీర్, వైకాపా నాయకులు జయరాములు, నసీమ్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

షటిల్ టోర్నమెంట్ విజేతలకు నగదు ప్రదానం

పులివెందుల, డిసెంబరు 21, ప్రభాతవార్త :

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని పులివెందులలో నిర్వహించిన షటిల్ టోర్నమెంట్ విజేతలకు బుధవారం కడప ఎంపీ వైఎష్ అవినాష్‌రెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులు ప్రదానం చేశారు. సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా వైకాపా కార్యాలయంలో కేకు కత్తిరించిన అనంతరం ఎంపీ బహుమతులు పంపిణీ చేశారు. కొంగనపల్లె సాయికిషోర్, అలీ జట్టు ప్రథమ స్థానం, రన్నర్స్‌గా చాగలేటి శేషు, కుమార్‌నాయక్, మూడో స్థానంలో రమేష్‌నాయక్, మంగేష్‌నాయక్‌లు నిలవగా వీరికి ఎంపీ చేతుల మీదుగా రూ.30వేలు, రూ.20వేలు, రూ.10వేలు నగదు బహుమతులను అందించారు.

సంబటూరులో పెద్దఎత్తున ఇదేం కర్మ మన రాష్ట్రానికి

కమలాపురం, డిసెంబరు 21, ప్రభాతవార్త:

కమలాపురం మండలంలోని సంబటూరు గ్రామ పంచాయతీలో బుధవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షులు పుత్తా ఎల్లారెడ్డి పాల్గొన్నారు.త్వరలో టీడీపీ ప్రభుత్వం వస్తుందని మీ కష్టాలు తీరుతాయని చెబుతూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

వైసిపి శ్రేణుల మధ్య ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

చిట్వేలి, డిసెంబరు 22 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి పార్టీ అధ్యక్షులు, నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 50వ జన్మదిన వేడుకలను చిట్వేలి మండలంలో వైసిపి నాయకులు, గ్రామ ఉపసర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సర్కిల్ వద్ద బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. వైసిపి పార్టీశ్రేణులు, అభిమానులతో కలిసి వైఎస్ విగ్రహానికి గజమాలను వేసి నివాళులర్పించారు. జగన్‌మోహన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ భారీ కేక్‌ను కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. ఉమామహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మునుపెన్నడూ లేనివిధంగా పలు సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజల గుండెల్లో చెరగని ముద్రను నిలిపిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిండు నూరేళ్ల జీవించి, మరెన్నో రాజకీయ పదవులను అలంకరించాలని కోరారు. మధ్యాహ్నం మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో అనాథలకు, పేదలకు, యాచకులకు భోజనం పంచిపెట్టారు.కార్యక్రమంలో మండల ఎంపిటిసి టి.చంద్ర, వైసిపి నాయకులు నాగిరెడ్డి, చక్రపాణిరెడ్డి, బి.రమణారెడ్డి, మేక జయరాంరెడ్డి, పగడాల నరసింహులు మోసాటి రాముడు, గాడి ఇంతియాజ్, మాదినేని చిన్నా, ఎన్.శ్రీను, నరేష్, పంట హరి, మోచర్ల నరసింహా, కస్తూరి మణి, హజరత్‌రెడ్డి, యూత్ లీడర్ నవీన్, గుండాల్‌రెడ్డి మునిశేఖర్, మైనార్టీ నాయకులు గులాంబాషా, అన్వర్‌బాషా, వికలాంగ నాయకులు ఆంధ్రయ్య, సర్పంచ్‌లు టి.బాబు, జి.ఈశ్వరయ్య, సుబ్రహ్మణ్యంరెడ్డి, ఒ.ఈశ్వరయ్య, ఎంపిటిసిలు గుండయ్య, తోట శ్రీను, మండలవ్యాప్తంగా వైసిపి కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఇళ్లనిర్మాణాలను వేగవంతం చేయండి

–ఆకస్మికంగా గ్రామసచివాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ గిరీషా పిఎస్

సంబేపల్లి.డిసెంబర్ 21 ప్రభాతవార్త

జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. బుదవారం మండలంలోని నాగిరెడిపల్లి, గుట్టపల్లి గ్రామ సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇళ్లు ఉండాలనే ఉద్దేశంతో నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. ప్రజలు వివిధ సమస్యలపై సచివాలయంకు వస్తుంటారని సచివాలయానికి వచ్చే సర్వీసులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు. విధి నర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ప్రజల నుంచి అందిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలన్నారు. బాలింతలు, గర్భిణీ మహిళలలో రక్తహీనతను దూరం చేయడానికి పోషకాహారమైన బోజనం తీసుకునేలా అవగాహన కలి ్పంచాలన్నారు. చిన్నారులకు సక్రమంగా పౌష్టికాహారం అందజేస్తూ వయసుకు తగ్గ బరువు ఎత్తు ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జగనన్న గోరుముద్ద మద్యాహ్న బోజన పథకం పాఠవాలలో ఎలా అమలు అవుతోందని, మెనూ ప్రకారం సమయానికి బోజనం అందిస్తున్నారా లేదా అనే వివరాలను వెల్ఫేర్ అసిస్టెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. యుద్ధ ప్రాతిపదికన కేవైసిలో రోజు రోజుకు పురోగతిని కనిపించాలన్నారు. మ్యుటేషన్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, గడవు దాటి ఏ ఒక అర్జీ కూడా ఉండకూడదన్నారు. గుట్టపల్లి గ్రామ సచివాలయంలో జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మహేశ్వరిబాయ్, ఎంపిడివో నరసింహులు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, నాగిరెడ్డిగారిపల్లి గ్రామ సర్పంచ్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, గుట్టపల్లి సర్పంచ్ చిదంబర్‌రెడ్డి, సచివాలయ

వైకాపా పాలనలో నేరాంధ్రప్రదేశ్‌గా ఏపీ

వేంపల్లె, డిసెంబరు 21, ప్రభాతవార్త :

వైకాపా పాలనలో ఆంధ్రప్రదేశ్ నేరాంధ్రప్రదేశ్‌గా మారిందని ఏపీ కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. నేరాల రేటు 2018లో 278 కాగా 2020లో 453కు పెరిగిందన్నారు. అలాగే ఎస్టీ, ఎస్సీలపై దాడులు పెరిగాయన్నారు. రైతుల ఆత్మహత్యల్లో జాతీయస్థాయిలో ఏపీ 3వ స్థానంలో నిలిచిందన్నారు. రాజద్రోహం కేసులు, సెక్స్ వర్కర్లు రాష్ట్రంలో అత్యధికంగా ఉండటం గమనార్హం అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, చెన్నకేశవ, నరసింహారెడ్డి, ఉత్తన్న, సత్తార్, బద్రి రాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఎంపిక

కడప, డిసెంబర్ 21 ప్రభాతవార్త :

స్థానిక కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో, కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ విభాగం వారి ఆధ్వర్యంలో బీ టెక్ సివిల్ ఇంజనీరింగ్ చివరి ఏడాది చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు క్యాంపస్ డ్రైవ్ లో 14 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రదాన ఆ చార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి తెలిపారు. ఈ ఎంపికలను అమెరిగో స్ట్రక్చరల్ సిస్టమ్ డిజైన్ ఇంజనీరింగ్ , బెంగళూర్ ఎం.డి కే. శ్రీనివాస రావు ప్రతిభ కలిగిన విద్యార్థులను ఎంపిక చేసి వచ్చే ఏడాది జూన్ మాసంలో కంపెనీలో రిపోర్టు చేయాలని తెలిపారు. ఈ సంధర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) మాట్లాడుతూ భావితరాల వారికి స్ఫూర్తి నింపెలా ఆదర్శంగా కట్టడాలను నిర్మించాలని తెలుపుతూ ఎంపికైన విద్యార్థులను అభినందలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన ఆచార్యులు డాక్టర్ వి.ఎస్.ఎస్. మూర్తి, కంపెనీ డైరెక్టర్ కే. శ్రీనివాస రావు, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ అమరనాథ్ రెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సిద్దక్, డిపార్ట్మెంట్ ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్ కె. హేమంత్ కుమార్ రెడ్డి, ప్రోగాం సమన్వయ కర్త జీ. చెన్నకేశవ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా రిమ్స్‌లో బ్రెడ్లు, పండ్లు పంపిణీ

కడప, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జననేత వైఎస్. జగన్ మోహన్ రెడ్డి 50వ జన్మదినం సందర్భంగా యువ ఆడిటర్ పఠాన్. తౌహిద్ ఖాన్ ఆధ్వర్యంలో రిమ్స్ హాస్పిటల్ లోని మెటర్నిటీ వార్డులో ఉన్న దాదాపు 150 మంది బాలింతలకు బ్రెడ్లు, పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ యువ నాయకులు అహ్మద్ బాషా, ఏపీటీపీసీఏ రాష్ట్ర అధ్యక్షులు పఠాన్. షరీఫ్ ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్.బి. అహ్మద్ బాషా మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ప్రజల గుండెల్లో సీఎం జగన్మో హన్ రెడ